


RNI NO. 2011/39006

# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

కడప/అన్నమయ్య

సంపుటి : 1 సంచిక : 332 శుక్రవారం 15, ఆగస్టు 2025

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా

### 30 ఏళ్ల తర్వాత

## పులివెందుల జడ్పీటిసి తెదేపా కైవసం

**- 6033 ఓట్ల మెజారిటీతో ఘన విజయం**

**- విజయోత్సవాలు జరుపుకున్న టీడీపీ శ్రేణులు**

**పులివెందుల( పబ్లిక్ టుడే )**

పులివెందుల జడ్పీటిసి స్థానాన్ని 30 సంవత్సరాల తర్వాత తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. 1995 నుంచి వైయస్ కుటుంబ ప్రాతినిధ్య పార్టీ అభ్యర్థులే జడ్పీటిసి స్థానాన్ని గెలుపొందుతూ వచ్చారు. పులివెందుల జడ్పీటిసి స్థానాన్ని 2021 లో ఏకగ్రీవం చేసుకున్న వైకాపా పార్టీ అభ్యర్థి మహేశ్వర్ రెడ్డి మరణించడంతో ఉప ఎన్నిక జరిగింది. ఉప ఎన్నికలో వైకాపా తరపున మరణించిన మహేశ్వర్ రెడ్డి కుమారుడు తుమ్మలూరు హేమంత్ రెడ్డిని అభ్యర్థిగా బరిలో దింపగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి లతారెడ్డిని బరిలో నిలిపింది. పోటా పోటీగా ప్రచారాలు నిర్వహించి ఇరు పార్టీలు సై అంటే సై అంటూ పోటీపడ్డారు. మంగళవారం ఎన్నికల పోలింగ్ జరగగా వైకాపా అభ్యర్థన



మేరకు బుధవారం రెండు పోలింగ్ కేంద్రాలలో రీపోలింగ్ కూడా జరిగింది. కడపలోని ఉర్దూ యూనివ ర్సిటీ నందు ఓట్ల లెక్కింపు జరిగింది. మొత్తం 10601 ఓట్లు ఉండగా 7794 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఇందులో7638 చెల్లు బాటు కాగా 145 ఓట్లు తిరస్కరణ

- మిగతా 2లో..

### రెడ్డి నేతలకు

## టీడీపీలో కీలక పదవులు..!?

**- పులివెందుల, ఒంటిమిట్ట అనుభవంతో..**

**- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం**

**- వైసీపీ నేతలను నిలువరించడానికి**



**తిరుపతి, పబ్లిక్ టుడే ప్రతినిధి**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న రెడ్డి నేతలకు తెలుగుదేశం పార్టీలో కీలక పదవులు దక్కే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల అనుభవంతో ఇక్కడ కూడా రెడ్డి సామాజిక వర్గం నేతలకు జాతీయ, రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించే అవ కాశం ఉందని తెలిసింది. పులివెందుల జడ్పీ టీసీగా లతా రెడ్డి, ఒంటిమిట్ట జడ్పీటీసీ గా ముద్దుకృష్ణా రెడ్డిని పోటీ పెట్టారు. మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి ఎన్నికల బాధ్యత అప్పగించారు. జగన్ మోహన్ రెడ్డిని దెబ్బకొట్టి ఘన విజయం సాధించారు. అలాగే చిత్తూరు ఉమ్మడి జిల్లాలోని వైసిపి రెడ్డి నేతలను ఎదుర్కోవడానికి ఆ సామాజిక వర్గం నేతలకు కీలక పదవులు ఇవ్వాలని భావిస్తున్నారు. ఏడాదిలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్ల ప్రాబల్యం మండలాలలో పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి వ్యూహాత్మకంగా వ్యవహరించాలని భావిస్తున్నారని తెలిసింది. సెప్టెంబర్

- మిగతా 2లో..

### ప్రజలను నమ్మించాలని

## ఈనాడులో తప్పుడు రాతలు

**వేసుకుందే దొంగ ఓట్లు... దానికి ఉత్కంఠ అంటారా..**

**- పోలింగ్ రోజు ఏమి జరిగిందో రాష్ట్ర ప్రజలకు అంతా తెలుసు**

**- వైకాప శ్రేణులు నిరుత్సాహ పడవద్దు**

**- దొంగ ఓట్లతో కాదు నిజమైన ఓటింగ్‌తోనే గుణపాఠం చెబుదాం**

**- కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి**

**పులివెందుల టౌన్ (పబ్లిక్ టుడే )**

ఓటింగ్ రోజున జరిగిన అబద్దాలను నమ్మించడానికి ఈనాడు పత్రికలో తప్పుడు రాతలు రాసారు అని, ఉత్కంఠకు తెర , నువ్వా నేనా, లోకేష్ అయితే ప్రజాస్వామ్యం నిలబడింది అంటూ ఎవరిని నమ్మించడానికి తప్పుడు రాతలు రాస్తున్నారని అసలు ఓటింగ్ జరిగి ఉంటే కదా కేవలం దొంగ ఓట్లు మాత్రమే జరిగిందని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాకు విడుదల తీసిన వీడియో నందు ఆయన మాట్లాడుతూ అసలు పులివెందుల జడ్పీటీసీ స్థానంలో ఓటింగ్ జరిగి ఉంటే కదా మీరు ఇలాంటి రాతలు రాయాల్సింది అని వేసుకుందే దొంగ ఓట్లు..దానికి



ఉత్కంఠ అంటారు..నువ్వా నేనా అంటూ ఎందుకు రాతలుఅని దానికి మళ్లీ ప్రజా

- మిగతా 2లో..

### మహిళా ఉద్యోగిపై

## దాడి దారుణం

**- మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించాలి**

**- రాష్ట్ర సర్ప్ ఉద్యోగుల యూనియన్ జే.ఏ.సి డిమాండ్**



**పీలేరు, పబ్లిక్ టుడే**

మహిళ ఉద్యోగిలపై దాడిని ఖండిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర సర్ప్ యూనియన్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర సర్ఫ్ యూనియన్ జేఏసీ అన్నమయ్య జిల్లా లోని గుర్రంకొండ మండలానికి చెందిన మహిళా ఏపీఎం (వెలుగు) బిరజని కుమారి పై జరిగిన దాడిని ఖండిస్తూ వాయల్పాడు మండలం వెలుగు (సెర్ప్) ఉద్యోగులు కార్యాలయ ఆవరణలో గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి వెలుగు (సెర్ప్) ఉద్యోగులు

- మిగతా 2లో..

## 30 ఏళ్ల తర్వాత

# పులివెందుల జడ్పిటిసి తెదేపా కైవసం

(మొదటిపేజీ తరువాయి)
కాగా 11 ఓట్లు నోటా కి వచ్చాయి. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లతా రెడ్డికి 6716 ఓట్లు రాగా సమీప వైకాపా అభ్యర్థి హేమంత్ రెడ్డికి 683 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి శివ కళ్యాణ్ రెడ్డికి 101 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి మా రెడ్డి లతారెడ్డి 6033 ఓట్ల తేడాతో గెలుపొందగా సమీపభ్యర్థులకు ఎవరికీ కూడా డిపాజిట్ కూడా రాకపోవడం గమనహర్వం.
పులివెందుల జడ్పీటిసిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ద్వారా మారెడ్డి లతా రెడ్డి అధికారిక పత్రాన్ని అందుకు న్నారు. లతా రెడ్డి గెలుపొందిన విషయం తెలియగానే పులివెందుల పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయం నందు టిడిపి శ్రేణులు అభిమానులు టపాసులు పేల్చి జై చంద్రబాబు జై లోకేష్ బీటెక్ రవి అన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా లతా రెడ్డి మాట్లాడుతూ పులివెందుల జడ్పీటీసీగా గెలుపొందడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందనీ నా గెలుపులో పాలుపంచుకున్న టిడిపి, జనసేనా, బిజెపి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారునాకు కొండంత ధైర్యంగా ఉండి నా గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కూటమి నాయకులకు కార్యకర్తలకు మరియు పులివెందుల గ్రామీణ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల ప్రజలకు , ఓటర్లకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు.

# భక్తుల భద్రతే లక్ష్యంగా పటిష్ఠ ఏర్పాట్లు

### - టీటీడీ ఈవో జె.శ్యామలరావు



**తిరుపతి, పబ్లిక్ టుడే**
తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబరు 24 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు జరుగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకునేలా, వారి భద్రతే లక్ష్యంగా టిటిడి విజిలెన్స్, పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో గురువారం అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, గత బ్రహ్మోత్సవాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సారి బ్రహ్మోత్సవాలలో టీటీడీ విజిలెన్స్ మరియు పోలీస్ సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాహన సేవలు తిలకించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. అలిపిరి చెక్ పాయింట్ వద్ద అదనంగా మరో 12 స్కానర్‌లను త్వరిత గతిన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గరుడ సేవకు భక్తులు విశేషంగా తరలివస్తారని, అందుకు తగ్గట్లు భద్రతా, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. అధిక సంఖ్యలో రానున్న వాహనాల మూలంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. తిరుమల, తిరుపతిలలో పార్కింగ్ ప్రాంతాలను పోలీస్, విజిలెన్స్ అధికారులు ముందస్తుగా పరిశీలించాలన్నారు. భక్తులకు సులభంగా తెలిసేలా తిరుమల, తిరుపతి ముఖ్య కూడళ్లలో వివిధ భాషలలో సైన్‌బోర్డులు, సూచికబోర్డులు ఏర్పాటు చేయలని చెప్పారు. అదేవిధంగా తిరుపతి, తిరుమలలో పార్కింగ్ ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు.
ఈ సమీవేశంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి వర్చువల్‌గా, సివిఎస్వో మురళీకృష్ణ, ఎఫ్ఎ అండ్ సిఎవో ఓ.బాలాజి, విజివో ఎన్. రాంకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రెడ్డి నేతలకు

# టీడీపీలో కీలక పదవులు..!?

(మొదటిపేజీ తరువాయి)
మూడవ తేదీ లోపల కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసారు. ఈ నేపధ్యంలో సామాజిక న్యాయం పాటిస్తూనే రెడ్డి నేతలకు ప్రాధాన్యత కల్పించాలని భావిస్తున్నారు. తిరుపతిలో వైసిపి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డిని దీటుగా ఎదుర్కొనేందుకో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని భావిస్తున్నారు. తిరుపతి పార్లమెంటు కమిటీ అధ్యక్షునిగా రెడ్డి నేతను పెట్టాలని నిర్ణయించి నట్టు విశ్వసనీయంగా తెలిసింది. అలాగే ఒకరికి జాతీయ కమిటీలో చోటుకాల్పిస్తారు. తిరుపతికి చెందిన రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి లకు ప్రాధాన్యత కల్పిస్తారని భావిస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని ఎదుర్కోవడానికి వీలుగా పీలేరు ఎమ్మెల్యే, పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి పొలిట్ బ్యూరో స్థానం కల్పిస్తారని భావిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి రోజా, మాజీ ఎంపి జ్ఞానేంద్ర రెడ్డి, చిత్తూరు ఇంచార్జి విజయానంద రెడ్డిని ఎదుర్కోవడానికి రెడ్డి నేతలకు కీలక పదవులు ఇస్తారని అంటున్నారు. మాజీ మంత్రి పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సి కె బాబు లేదా ఆయన భార్య లావణ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి, పుంగనూరు ఇంచార్జి చల్లా రామచంద్రా రెడ్డి లలో ఇద్దరికి కీలక పదవులు అప్పగిస్తారని అంటున్నారు.

# మహిళా ఉద్యోగిపై దాడి దారుణం



(మొదటిపేజీ తరువాయి)
నిరసన తెలిపారు. అనంతరం ఆ మహిళా ఏపీఎంను కలిసి పరామర్శించి ఆమెకు న్యాయం జరిగేవరకు అండగా ఉంటామని భరోసా ధైర్యం కల్పించారు ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు టి. ధనంజయ రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా సెర్ఫ్ ఉద్యోగుల రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు, రాష్ట్రా జే.ఏ.సి కార్యదర్శి టి. ధనంజయ రెడ్డి, మాట్లాడుతూ, "ఇలాంటి దుశ్చ ర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని హెచ్చరించారు. విధులు నిర్వహిస్తున్న మహిళా ఎపియం పై మూకుమ్మడిగా నడి రోడ్డుపైనే చీర చింపి జడ పట్టి ఈడ్చి దాడి కి పాల్పడడం దారుణమని పేర్కొన్నారు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఆమె శ్వేచ్ఛగా విధులు నిర్వహించుకొనేవిధంగా రక్షణ కల్పించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని తెలిపారు. రాష్ట్ర జే.ఏ.సి పిలుపు మేరకు ఆమెకు న్యాయం జరిగేంతవరకు రాష్ట్ర వ్యాప్తంగానల్ల రిబ్బిన్ ధరించి వెలుగు (సెర్ఫ్ )ఉద్యోగులు నిరసన కొనసాగిస్తము అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెర్ఫ్ ఉద్యోగుల జే.ఏ.సి నాయకులు టి.సురేంద్ర, యం. రెడ్డప్ప జిల్లా జే.ఏ.సి నాయకులు నరోత్త మరెడ్డి, దేవసేన, అనురాధ, శంకరయ్య, శ్రీనువాసులు, పి.వేంకటపతి, పి.భారతి, మహేశ్వరీ, సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, తులసి, రాజగోపాల్, బాబాషహేబ్, అంజినేయులు పి.వి సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజలను నమ్మించాలని

# ఈనాడులో తప్పుడు రాతలు

(మొదటిపేజీ తరువాయి)
స్వామ్యం నిలబడింది అంటూ స్టేట్ మెంట్లు ఇవ్వడం అనైతికమని అన్నారు. ఇక్కడ జరిగింది పులివెందుల, కడప జిల్లా వాళ్లకు మాత్రమే తెలుసు రాష్ట్రమంతా తెలియదు కాబట్టి ఎల్లో మీడియాలో ఇక్కడ అంతా సవ్యంగా జరిగినట్లు వార్తలు రాయించేసు కుంటున్నారనీ ఇక్కడ నిజంగానే ఏదో ఓటింగ్ జరిగింది దాంట్లో మేం గెలిచాం అని రాష్ట్ర ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారనీ దొంగ ఓటింగ్ జరిగిందని అందరికీ అర్థమైంది ఇలాంటి రాతలు రాసిన ప్రజలు నమ్మరన్నారు. నిజమైన ఓటింగ్ జరిగి ఐదు ఓట్లతో గెలిచిన ఎనలేని సంతోషం వారికి ఎనలేని బాధా మాకు కలిగేదన్నారు. పోలీసులను ఉపయోగించుకుని ఏజెంట్లను కూర్చొనివ్వకుండా ఏజెంట్ల ఫారాలు చించి గెలిచారని మీరు అనుకోవాలి తప్ప ప్రజల అనుకోరన్నారు. పోలీసుల సంపూర్ణ సహకారం తో వేలాది మంది టీడీపీ కార్యకర్తలను బూత్ ల ఎదురుగా పెట్టి నిజమైన ఓటరు స్లిప్ లు లాక్కున్నారు అని నిజమైన ఓటరును అసలు పోలింగ్ బూత్ లోకే పోనివ్వలేదు అని దీన్ని ఎలక్షన్ అంటారా...? ఇంకేమైనా అంటారా..? ప్రజలు ఓట్లు వేసి ఉంటే కదా మీరు గెలిచాం అని చెప్పుకోడానికి..? ప్రశ్నించారు. దీన్ని ఎన్నిక అంటారో లేదో మీ విజ్ఞతకే వదిలేస్తున్నా నన్నారు నిజంగా ఇది ఒక అనైతిక ఎన్నిక అని వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఎవ్వరూ నిరుత్సాహపడాల్సిన అవసరం లేదనీ వీరికి గుణపాఠం చెప్పే రోజు వస్తుంది అప్పుడు ఇలా దొంగ ఓట్లతో కాదు మనం ఎప్పుడు చేసే విధంగా నిజమైన ఓటింగ్ తోనే వీళ్లకు గుణపాఠం చెబుదాం అన్నారు.

## ప్లాస్టర్ అఫ్ పారిస్ వినాయక

# ప్రతిమలతో పర్యావరణానికి ముప్పు

**- శనగపిండి గంజి (బంక), సిమెంట్ పేపర్ విగ్రహాలే శ్రేయస్కరం**
**- వేంపల్లి పంచాయతీ, బండకాడపల్లి విగ్రహాలకు భలే గిరాకీ**

**మదనపల్లె, పబ్లిక్ టుడే :** ప్లాస్టర్అఫ్ పారిస్,కెమికల్ కలర్స్ తయారు చేసిన వినాయక విగ్ర హాలతో పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉంది. అందుకనే పర్యావరణానికి హాని కలిగించని పదార్థాలతో అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, వేంపల్లె పంచాయతీ, బండకాడపల్లె గ్రామంలో వినాయక విగ్రహాలను తయారు చేస్తారు. ఈ సందర్భంగా గురువారం విగ్రహ తయారీదారులు సి.అమరనారాయణ, సి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఇవి తక్కువ బరువుతో ఉంటాయి, శనగపిండి గంజి (బంక),సిమెంట్ పేపర్ తదితరాలను కలుపుతా మన్నారు. దీనిని వివిధ వినాయక ఆకృతులతో ఉన్న అచ్చులతోలలో వేసి విగ్రహాలను తయారు చేస్తారు.వీటికి వాటర్ కలర్స్ అన్ని సుందరంగా తీర్చిదిద్దుతారు.ఇది పర్యావరణానికి హాని కలిగించవు, నిమజ్జనం కోసం నీళ్లలో వేసిన అరగంటకే కరిగిపోతాయి.చెరువుల్లో కూడా చెత్తాచెదారం లేకుండాపోతుంది.ఈ విగ్రహాలకు అవసరమైన ముడి సరుకును స్థానికంగాను. తమిళనాడులోని కాంచీపురం నుంచి తీసుకొస్తారు.ఇక్కడ విగ్రహాలకు రంగులద్దుతున్న యువకులు రెండు అడుగుల నుంచి 15 అడుగుల ఎత్తయిన విగ్రహాలను తయారు చేస్తారు.ఇలా మూడు కుటుం బాలవారు దశాబ్దకాలంగా వినాయక విగ్రహాల తయారీని కుటీర పరిశ్రమగా మార్చుకుని ఉపాధి





పొందుతున్నారు.ఏడాది పోడువునా వినాయ విగ్రహాలను తయారు చేస్తుండటంతో సుమారు 300 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మొత్తమ్మీద 1000 పెద్దవిగ్రహాలు (5 నుంచి 10 అడుగుల ఎత్తు) తయారవుతున్నాయి. వీటితో పాటు చిన్న విగ్రహాలనూ తయారు చేస్తున్నారు. చిన్నవాటిని పరిసర ప్రాంతాల ప్రజలు ఇక్కడికే వచ్చి కొంటున్నారు.పెద్ద విగ్రహాలను జిల్లాలోని ఇతర ప్రాంతాలతోపాటు కర్ణాటక,చిత్తూరు,అనంతపురం,కడప జిల్లాలోని వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకులు తీసుకెళ్తుంటారు.ప్రభుత్వం,అధికారులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలకు బదులు మట్టి బొమ్మలను,సిమెంట్ పేపరుతో తయారు చేసే బొమ్మలను వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అదేవిధంగా అతి తక్కువ ధరలకే అనేక రూపాలలో రూపొందించిన వినాయక విగ్రహాలు ఇక్కడ లభిస్తాయని వారు తెలిపారు.

### పర్యావరణానికి హాని కలిగించవు

బండకాడపల్లెలో తయారు చేసే విగ్రహాలు పర్యావరణా నికి హాని కలిగించవు.కేవలం సిమెంట్ పేపర్లతో తయారు. చేసి,అచ్చులతో విగ్రహాలను తయారు చేస్తారు.వాటర్ పెయింట్స్ రంగులద్దడం వల్ల నీళ్లలో వేసిన అరగంటకే కరిగిపోతాయి.చెరువుల్లో పర్యావరణానికి హాని కలిగించవు.మాదగ్గరికి హెూల్ సేల్ వ్యాపారులు కూడా వచ్చి విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు.కావున ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మలకు స్వస్తి చెప్పి మట్టి వినాయకుడు,సిమెంట్ పేపరుతో తయారు చేసే వినాయక బొమ్మలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములుమవుదామని వారు పిలుపునిచ్చారు.

## 30 ఏళ్ల తర్వాత

# పులివెందులలో ప్రజాస్వామ్య గెలుపు

**- పులివెందుల గెలుపుపై ములకలచెరువులో టీడీపీ సంబరాలు**
**- తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌ఛార్జి జయచంద్ర రెడ్డి**

**ములకలచెరువు, పబ్లిక్ టుడే:** కడప జిల్లా మాజీ ముఖ్యమంత్రి జగన్ పురిటిగడ్డ పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికల్లో టిడిపి జయం సాధించడం హర్షినియమని తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ దాసరపల్లి జయచంద్రారెడ్డి అన్నారు. గురువారం ములకలచెరువులో జై చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బానసంచి పేల్చి భారీకేకు కోసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల తర్వాత పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. భవిష్యత్తులో వైకాపాకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. పులి వెందులలో వైకాపా అభ్యర్థికి డిపాజిట్ కూడా రాకపోవడమే నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి తిరుగు లేదని అభివృద్ధి మంత్రంతో రాష్ట్రం తో పాటు నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయ ఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసీదర్ నాయుడు, మాజీ సర్పంచ్, జిల్లా కార్యదర్శి సురేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె.వి రమణ, నాయకులు సుబ్బి నాయుడు, పాస్టర్ సీనా, నాగిరెడ్డి, నీలకంఠ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



# తంబళ్లపల్లె చెరువుల అభివృద్ధికి ప్రాధాన్యత

**- చెరువుల సంఘం అధ్యక్షుడు కొటాల శివకుమార్**

**తంబళ్లపల్లె, పబ్లిక్ టుడే :**
తంబళ్లపల్లె పెద్దేరు ప్రాజెక్ట్ తో పాటు మండలంలోని చెరువుల అభివృద్ధికి తంబళ్లపల్లె టిడిపి ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి సహకారంతో మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెరువుల సంఘం అధ్యక్షుడు పెద్దేరు ప్రాజెక్టు ఛైర్మన్ కొటాల శివకుమార్ తెలిపారు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో ఇరిగేషన్ డీఈ చెన్నకేశవరెడ్డి, ఏఈ సతీష్, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో థామస్ రాజాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న చెరువు సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులతో మాట్లాడుతూ మండలంలోని చెరువుల అధ్యక్షులు, సభ్యులు చెరువుల సమస్యలు, అభి వృద్ధికి చేపట్టాల్సిన పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి, చెరువు సంఘం అధ్యక్షులు రామలింగారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, జైహింద్ రెడ్డి, సిద్ధమల్ రెడ్డి, శివకుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాలకు మార్చ్ ఫాస్ట్ డ్రమ్స్ వితరణ



**చింతకొమ్మాదిన్నె, పబ్లిక్ టుడే:**
మండల పరిధిలోని అంగడి వీధి లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ కు అదే పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురా లైన టువంటి ఎం.ఇ సుకుమారి రూ.12వేలు గల మార్చ్ ఫాస్ట్ డ్రమ్స్‌ను బహకరించారని ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు సుజాత తెలిపారు.అనంతరం పిడి అగ్గిరప్ప మాట్లాడుతూ ఈ డ్రమ్స్ మార్చ్ ఫాస్ట్ కే కాకుండా విద్యార్థుల సృజనాత్మక, కళాత్మకమైన నైపుణ్య విలువలను, అవగాహన కల్పించవచ్చునని తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం టీచర్ సుకుమారిని అభినందించారు.

# తుడా షాపులు వేలం..

**తిరుపతి, పబ్లిక్ టుడే:**
తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో గల 18 షాపులకు వేలం నిర్వహించగా 12 షాపులు కేటాయించడమైనది. వీటి ద్వారా నెలకు 1,11,793 రూపాయలు అద్దె లభిస్తుంది. మిగతా 6 షాపులకు గాను ఎవరూ వేలంలో పాల్గొనలేదు. ఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి డాక్టర్ ఎన్వి శ్రీకాంత్ బాబు,భూ సేకరణ అధికారి సుగుణ, డి ఇ నరేష్ బాబు, ఎస్ డి ఎం మురళీకృష్ణ పాల్గొన్నారు.

## కడప జిల్లాలోనే బద్వేల్ ఉంచేలా చర్యలు

### - రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి...



**బద్వేల్, పబ్లిక్ టుడే:** బద్వేల్ నియోజకవర్గాన్ని భౌగోళికంగా కడప జిల్లాకు స్వల్ప దూరంలో ఉంటుందని అదే రాజంపేట జిల్లాకి అట్లూరు మండలం నుండి అయితే సుమారు 70 నుండి 80 కిలో మీటర్ల దూరం లో ఉంటుందని అలాగే కలస పాడు, కాశి నాయన, పోరు మామిళ్ల మండలాల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 150 కిలోమీటర్ల దూరం ఉంటుందని అందువల్ల తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని తన లేఖ ద్వారా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు రితీష్ రెడ్డికి అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ చంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి తెలిపారు. కడప జిల్లా కి బద్వేల్ నుండి కడపకు 55లో కిలోమీటర్లు , అలాగే పోరుమామిళ్ల నుండి, మైదుకూరు మీదుగా కడపకు సుమారు 70 కిలో మీటర్లు గరిష్టంగా మాత్రమే ఉండటం వల్ల వారందరికీ సౌలభ్యంగా ఉంటుందనే భావన ప్రజలందరిలో ఉందని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అన్ని పార్టీలు అట్లూరు మండలాన్ని కడప అసెంబ్లీ స్థానానికి కలపవలసిందిగా ఒత్తిడి చేయడం ఆ మేరకు ఆ ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకోవడం జరిగిందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని మార్చినట్లయితే దాని ప్రభావం కూటమి పార్టీలపై పడే అవ కాశం ఉందని కావున క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించి బద్వేల్ నియోజకవర్గం కడప జిల్లాలోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పులివెందుల ప్రజలు గెలిచారు

### - బానిస సంకెళ్లు తెగి ప్రజా స్వామ్యం గెలిచింది : ఖాదర్ బాషా



**చింతకొమ్మదిన్నె, పబ్లిక్ టుడే:** బానిస సంకెళ్లు తెగి ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్స రాలుగా పులి వెందులలో జడ్పీటీసీ ఎన్నికలలో ఏ ఒక్కరిని నామినేషన్ వేయకుండా అభ్యర్థులను, ఓటర్లను బెదిరించి, భయభ్రాంతులకు గురిచేస్తూ ఏక గ్రీవంగా ఎన్నిక చేసుకునే వైస్సార్ కుటుంబం, నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ధైర్యంతో ప్రజలను స్వతంత్రంగా ఓటు వేసుకునే హక్కును ఇచ్చి,ప్రతి ఓటరు ఓటును స్వచ్ఛందంగా వేసుకునేలా ధైర్యాన్ని ఇచ్చి వెన్నంటే నిలిచినా కూటమి ప్రభుత్వాన్ని చూసి ఇది మంచి ప్రభుత్వం అంటూ జడ్పీటీసీ ఎన్నికలలో మారెడ్డి లతారెడ్డికి ఓటేసి 6,716 భారీ మెజారిటీతో గెలిపించి, పులివెందుల ప్రజల బానిస సంకెళ్ల నుండి విముక్తి కలిగించి ఎన్నడూ లేని పులివెందుల కంచుకోటపై పసుపు జెండా ఎగరేసేలా చేసిన ప్రజలకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. అనంతరం కమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విభరాపురం సొసైటీ చైర్మన్ వాసుదేవ రెడ్డి, పల్లె రామసుబ్బారెడ్డి, గుజ్జుల నారాయణ యాదవ్, శంకర్ యాదవ్, ప్రతాప్ రెడ్డి, విభరాపురం ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పులివెందుల గెలుపుపై

# తంబళ్లపల్లెలో సంబరాలు



**తంబళ్లపల్లె, పబ్లిక్ టుడే :** కడప జిల్లా మాజీ ముఖ్యమంత్రి జగన్ పురిటిగడ్డ పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి రికార్డు విజయం సాధించడం పై తంబళ్లపల్లె టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు.

గురు వారం తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ జయ చంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఉదయం క్రాస్ రోడ్, పాత బస్టాండ్ లో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి మిఠాయిలు పంచి సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని భవిష్యత్తులో వైకాపాకు శృంగభంగం తప్పదని ఆ పార్టీ పతనానికి పులివెందులలో వైకాపా అభ్యర్థికి డిపాజిట్ కూడా రాకపోవడమే నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి తిరుగు లేదని అభివృద్ధి మంత్రంతో రాష్ట్రంతో పాటు తంబళ్లపల్లెలో టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సారథ్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, బీసీ నాయకుడు పురుషోత్తం, హై స్కూల్ కమిటీ చైర్మన్ వీరాంజనేయులు, యువ నేత జగదీష్, భాస్కర్, క్లస్టర్ ఇంచార్జ్ కాలా నారాయణ, దండువారిపల్లి రమణ, మాదారపు రాజశేఖర్, శీను, సీనియర్ నాయకుడు రామ్మోహన్ రెడ్డి, కన్నె మడుగు సోమశేఖర్, నరేంద్ర నాయుడు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, ఎర్రసానిపల్లి రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ శంకర, ధన శేఖర్, బోయపల్లి శివ,మాజీ మల్లయ్య కొండ చైర్మన్ గంగుల్ రెడ్డి, కోటాల రాజన్న,సీనియర్ మైనార్టీ నాయకులు నిజాముద్దీన్, పీర్ల మాబు, ల్యాబ్ రమణ, దళిత నాయకుడు రెడ్డప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా కన్నెమడుగు బస్టాండ్ లో టిడిపి నాయకుడు బాబు ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

### హర్‌ఘర్ తిరంగ ర్యాలీ చేపట్టిన

## బీజేపీ మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్

**మైదుకూరు, పబ్లిక్ టుడే:** బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో అమర వీరులను స్మరించుకుంటూ జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆదేశాల మేరకు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హర్ ఘర్ తిరంగ నినాదంతో జాతీయ జెండాలను పట్టుకొని భారతజాతి గర్వించదగ్గ స్వతంత్ర వీరులను స్మరించు కుంటూ మైదుకూరు లోని ప్రొద్దుటూరు రోడ్డు పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ సర్కిల్ ర్యాలీగా శ్రీకృష్ణదేవరాల సర్కిల్ లో మానవహారం చేపట్టి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ దేశంలో యువత ఐక్యమత్యభావనతో మెలగాలని దేశ సేవలో అందరూ






భాగస్వామ్యం పొంది దేశ పౌరునిగా సమాజంలో జరుగుతున్న విచ్ఛిన్నమైన శక్తులను ఎదుర్కొని నిలబడాలని ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఆయన సేవలు మరువలేనివని మనమంతా అతని బాటలో నడవాలని రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు ప్రాణ త్యాగాలు చేశారు వారి త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర పోరాటంలో వీర మరణం పొందిన అనేక మందిని మనం దృష్టిలో ఉంచుకోవాలని యువత దేశం వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేంద్ర, గురప్ప,పుల్లయ్య, రామ కృష్ణ, మైదుకూరు ప్రవేట్ స్కూల్స్ ఇంటర్నెట్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యా ర్థులు పార్టీలకతీతంగా అందరూ ఒకటిగా దేశభక్తిని చాటారు.

## ప్రైవేటు పాఠశాలలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు

**కాశీనాయన, పబ్లిక్ టుడే:**

ప్రైవేటు పాఠశాలలో ఉచిత ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి విద్యా హక్కు చట్టం 2009 అనుసరించి సెక్షన్ 12(1)సి ప్రకారం అన్ని ప్రైవేట్ అన్ ఎఈడేడ్ పాఠశాలలో ఉచిత విద్య ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు ఒకటవ తరగతిలో మిగిలిన 25శాతం సిట్ల భర్తీ కోసం అర్హత కలిగిన వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కాశినాయన మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ షఫీ ఒక ప్రకటనలో తెలిపారు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పిల్లలు హెచ్ఐవి బాధ్యత పిల్లలు దివ్యాంగులు ఎస్సీ ఎస్టీ పిల్లలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మైనార్టీ ఓసి, బిసి పిల్లలు సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో ఒక లక్ష ఇరవై వేలు



పట్టణ ప్రాంతాల్లో 1,44,000 ఆదాయం కలిగిన వారు ఆగస్టు 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆన్లైన్లో cse.ap.gov.inఅనే వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# మారెడ్డి లతకు అభినందనల వెల్లువ

**- పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో ఘన విజయంపై హర్షం**



**పులివెందుల, పబ్లిక్ టుడే:** పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మా రెడ్డి లతకి పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో అభినందనలు తెలుపుతూ స్వీట్ తినిపిస్తున్నటువంటి రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ బాషా, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి అధికార ప్రతినిధి నల్లగారి. భాస్కర్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి కాసిం వల్లి.ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పులివెందుల మండల జడ్పిటిసి ఎన్నికలను వైఎస్ కుటుంబం రాజకీయంగా కక్షపూరిత, హింసాత్మక చర్యలతో ప్రత్యర్థులను నామినేషన్ వేయనికుండా ఏకపక్ష రాజకీయం చేస్తూ వచ్చారు కానీ ఈ 2025 సంవత్సరంలో ఎన్నడూ లేని విధంగా బీటెక్ రవి, వారి సతీమణి మారెడ్డి. లత గారిని తెదేపా అభ్యర్థిగా నిలబెట్టి పులివెందుల కంచుకోట ను బద్దలు కొట్టి తెలుగుదేశం జెండాను నాటి సతీమణి అయినటువంటి లత గారిని టిడిపి శ్రేణులతో కలిసి అహర్నిశలు ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్క టిడిపి కార్యకర్త చురుగ్గా పనిచేసి మా లతమ్మ విజయానికి కృషి చేయడం జరిగింది. అలాగే పులివెందులలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ జడ్పిటిసి ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించినటువంటి ఇంచార్జ్ మినిస్టర్ సబితాకి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి సీఎం రమేష్‌కి అలాగే వాసు అన్నకి మాధవి అక్కకి ఆదినారాయణ రెడ్డికి భూపేష్‌కి కృష్ణ చైతన్యకి ప్రత్యేక ధన్యవాశీవలు తెలిపారు.

# అంతర్ పాఠశాల చిత్రలేఖన పోటీలు



**పులివెందుల (పబ్లిక్ టుడే ):** అణు శక్తి విభాగం డీఏఈ ప్లాటినం జూబిలీ ఉత్సవాల భాగంగా, ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) ప్రాజెక్టు పరిసర ప్రాంతాల పలు గ్రామ పాఠశాల విద్యార్థుల కోసం చిత్రలేఖన పోటీలను నిర్వహించింది. మబ్బు చింతలపల్లె, రాచకుంటపల్లె, భుమయ్యగారిపల్లె, కొట్టాల, కన్నంపల్లె, వెల్పుల, బెస్తవారిపల్లె గ్రామాల పాఠశాలలు ఈ పోటీలో పాల్గొన్నాయి. ప్రతి విద్యార్థికి చిత్రలేఖన పత్రాలు మరియు డ్రాయింగ్ సామగ్రిని యూసిఐఎల్ అధికారులు అందించి, అన్ని గ్రామాల పిల్లలు సమాన వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించింది.పోటీ ముగింపు లో, ప్రతి గ్రామ పాఠశాల నుండి మొదటి మరియు రెండవ బహుమతులను ప్రదానం చేసి, ప్రతిభావంత లైన విద్యార్థులను సత్కరించారు. అన్ని పాఠశాలల సహకారం మరియు ఉత్సాహభరితమైన స్పందనకు యూసిఐఎల్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంతో అనుబంధాన్ని మరింతగా పెంపొందించడం, పాఠ్యేతర కార్యక్రమాలను ప్రోత్సహించడం, డిఏఈ ప్లాటినం జూబిలీని విద్యార్థి కేంద్రిత, సమగ్ర కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఈ ప్రయత్నంలో భాగమని తెలిపారు. వేల్పుల హెడ్ మాస్టర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ యూసిఐఎల్ సేవలు అమోఘం అని సుమన్ సర్కార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నిర్వహణలో స్థానిక పాఠశాలల సహకారంతో పాటు, సుమన్ సర్కార్, నాగరాజు, దినేష్, అంజాద్ అలీ, ఎన్.వి. రాజేష్, డా.విపిన్ కుమార్ శర్మ, వాసుదేవ రెడ్డి, సాంబశివారెడ్డి, పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ఒక సామాజిక బాధ్యత

**- మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్**



**పులివెందుల టౌన్ (పబ్లిక్ టుడే ):** రక్తదానం ఒక సామాజిక బాధ్యత అని మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని భాష్యం పాఠశాలలో చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ వారి ఆదేశాల మేరకు గురువారం ముందస్తు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు నిర్వహించడం.ఈ వేడుకలలో భాగంగా భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి సమక్షంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, ప్రిన్సిపల్ ఉమాదేవి, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ శిబిరంలో పాఠశాల పేరెంట్స్ దాదాపు 40 మంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమం ప్రతిఒక్కరు ఒక సామాజిక బాధ్యత గా భావించి రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉమాదేవి మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణాపాయ స్థితి లో ఉన్నవారికి ప్రాణదానం చేసే ఈ అవకాశం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని కావున ప్రతి ఒక్కరు రక్తదానంతో ప్రాణదాతలు అయ్యేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్ మాట్లాడుతూ 18 సంవత్సరాల పూర్తి చేసుకున్న వయసు వారి నుండి 60 సంవత్సరాలు వయసు వరకు ఆరోగ్యం గా ఉన్న ఎవరైనా ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు అన్నారు. అనంతరం రక్తదానం చేసిన పేరెంట్స్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో %ఎవం% ఆర్గనైజేషన్ ఫౌండర్ వీర నారాయణ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, రక్తనిధి సిబ్బంది, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆశా కార్మికులకు అందరికీ ధన్యవాదాలు



**మైదుకూరు, పబ్లిక్ టుడే:** రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్మికులకు గ్రాడ్యుటీ 1,50,000 వేల రూపాయలు, ప్రసూతి సెలవులు 180 రోజులు ఆశా కార్మికుల సర్వీస్ 62 సంవత్సరాలకు చేసినందుకు ఏఐటియుసి రాష్ట్ర నాయకత్వానికి మరియు ఆశ యూనియన్ నాయక త్వానికి జిల్లా నాయకత్వానికి ఈ ఉద్యమ విజయంలో పాల్గొన్న ఆశా కార్మికులకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఆశా యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ ఉద్యమ ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీరాములు ఆశా వర్కర్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పివి రమణమ్మ స్థానిక నాయకురాలు ఎస్ సావిత్రి ఎస్ మున్వర్ గ్రేస్ రుతమ్మ నసీమూన్ వి.విజయ లక్ష్మి విజయ లక్ష్మి పద్మ అనురాధ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు సిపిఐ నియో జకవర్గసహాయ కార్యదర్శి ఎస్ షావలి సిపిఐ పట్టణ కార్యదర్శి సుబ్బారాయుడు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి పీ రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అఖండ భారత సంకల్ప దివస్ దేశ చరిత్రలోనే విషాదకర ఘట్టం

**- నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన బిజెపి కడప జిల్లా ఉపాధ్యక్షుడు మాచనూరు సుబ్బరాయుడు**





**మైదుకూరు, పబ్లిక్ టుడే:** మైదుకూరులోని కడప రోడ్‌లో ఉన్నటు వంటి అంబేద్కర్ సర్కిల్ వద్ద నుండి శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్దకు ర్యాలీగా బిజెపి కడప జిల్లా ఉపాధ్యక్షుడు మాచనూరు సుబ్బరాయుడు జాతీయ జెండాలతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 14వ తేదీ యువజన భయానక దినోత్సవంగా భారత దేశంలోని అత్యంత భయంకరమైన రోజుగా దేశ చరిత్రలోనే విషాద ఘట్టం అని లక్షలా దిమంది హిందువుల రక్త ప్రవా హంతో దేశం ముక్కలై పాకిస్తాన్ ఏర్పడిందని అఖండ భారత సంకల్ప దివస్ కోట్లాదిమంది దేశభక్తుల చిరకాల స్వప్నం అఖండ భారత్ సాధనాన్ని తెలిపారు. బ్రిటిష్ పరిపాలనలో మన నుంచి పాకిస్తాన్ విడగొట్టి మనకు స్వాతంత్రాన్ని ఇవ్వడం జరిగిందని అఖండ భారత మొత్తం 71.25.350 చదరపు కిలోమీటర్లు ఉండగా కోల్పోయిన భారతదేశం 39.47.700 చదరపు కిలోమీటర్లని ప్రస్తుతం భారతదేశం 31.77.650 చదరపు కిలోమీటర్లు ఉందని మనం కోల్పోయిన భూభాగంతో మళ్ళీ అఖండ భారతదేశం ఏర్పడాలని ప్రతి భారతీయుల కోరికని ఈ కోరికను నిజం చేసుకునే వరకు మనం విరమిం చకూడదని భారతీయులంతా ఐక మత్యంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిజెపి నాయ కులు కార్యకర్తలు, పార్టీలకతీతంగా హిందూ బంధువులు అందరూ పాల్గొన్నారు.

